కొత్త వత్సరం.. ఆధ్యాత్మిక సౌరభం

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా సోమవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రముఖ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి భక్తుల తాకిడి నెలకొనడంతో రద్దీగా మారాయి. యువత ఆలయాలకు స్నేహితులతో కలిసి రావడం కనిపించింది. ఈ సందర్భంగా సెల్ఫీలతో సందడి చేశారు.



కురుమూర్తిస్వామి వారి దర్శనంలో భక్తులు



కందూరు శ్రీరామలింగేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

అడ్డాకుల, న్యూస్‌టుడే : ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కందూరు గ్రామంలోని చారిత్రక శ్రీరామలింగేశ్వర ఆలయంలో సోమవారం ఉదయం నుంచి భక్తులు రాక ప్రారంభమైంది. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ సిబ్బంది నర్సింహులు, శర్మ భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

చిన్నచింతకుంట : ప్రసిద్ధి చెందిన శ్రీకురుమూర్తిస్వామి దేవస్థానం సోమవారం భక్తులతో కళకళలాడింది. ఉమ్మడి జిల్లాల నుంచి భారీగా తరలి వచ్చిన భక్త జనంతో దేవస్థానం కిక్కిరిసింది. శ్రీకురుమూర్తిస్వామి, లక్ష్మిదేవి, ఆంజనేయస్వామి, చెన్నకేశవస్వామి ఆలయాలు రద్దీగా కనిపించాయి. ఉద్దాల మండపంలో స్వామి పాదుకలతో ఆశీర్వాదం తీసుకున్నారు.

బీచుపల్లి (ఇటిక్యాల) : పవిత్ర పుణ్యక్షేత్రమైన బీచుపల్లిలో సోమవారం భక్తులతో సందడి నెలకొంది. ఆంగ్ల నామ సంవత్సరం ప్రారంభం కావడం విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు కావడంతో స్వామి వారి దర్శనానికి బీచుపల్లికి తరలి రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ముందుగా పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మారుతీ చార్యులు, సందీపాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయం బయట క్యూలైన్‌ను ఏర్పాటు చేశారు. దీంతో పాటు కొత్త వాహనదారులు తమ వాహనాలకు పూజలు చేయించారు. కార్యక్రమంలో ఈవో రామన్‌గౌడ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



బీచుపల్లిలో సందడి

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 361/- చిల్లర ధర రూ॥ 4.20 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 46/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మేన్యువల్ మెషిన్లు, రా మెటీరియల్ సప్లై చేసి తయారైన ప్రొడక్టు కొంటాం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్, రో॥ అధిక ఆదాయం. సత్యదేవ ఎం॥ప్రై॥. ✆ 77994 70139.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). సైకై ఇంజినీరింగ్, ఉప్పల్, Hyd - 81063 70234.

HEALTH CARE

నడుంనొప్పి, మెడనొప్పి, మోకాళ్ళనొప్పి నరాల వ్యాధులకు ఇతర అన్ని రకాల వ్యాధులకు ఖచ్చితమైన చికిత్స శ్రీ సంజీవిని ఆయుర్వేదం Opp: ఆంధ్రాబ్యాంక్, పద్మావతి కాలనీ, మం.నగర్, సెల్: 9440351293.

UNANI

పురుషుల బలహీనతలు లింగము చిన్నదగుట, వంకరఅగుట, శీఘ్రస్ఖలనం వ్యాధులకు చికిత్స చేయబడును. రహతేసహత్ శఫాఖాన్, భూత్పూర్ రోడ్ మ.నగర్: 9948207009.

REAL ESTATE

PLOT FOR SALE

యాదాద్రి సమీపంలో DTCP Approved లేఅవుట్ నందు EMI సౌకర్యంతో Open Plots అమ్మకానికి కలవు. సంప్ర॥ No: 8121310200/ 8801198899

TO-LET

MBNR టౌన్ న్యూటౌన్‌లో SBI బ్యాంక్ ఎదురుగా శ్రీఫ్యాషన్ వరల్డ్ మెన్స్&కిడ్స్ వేర్ వెనుక భాగం మరియు పై 2 అంతస్తులు కిరాయికి ఇవ్వబడును, సైజు Ground Flor 70x20, 1st Floor 100x20, 2nd Floor 100x20 మొత్తంగా గాని విడివిడిగా కాని ఇవ్వబడును, ఆఫీసులు ఏజెన్సీలు ఇన్స్టిట్యూట్స్ లకు పాధాన్యం సెల్: 9948499700, 9440919189.

JOBS

10th to డిగ్రీ పాస్/ఫెయిల్ చదివి జాబ్ లేదు అని నిరుత్సాహముతో వున్నవారికి మా కంపెనీలో జాబ్స్ చేయుటకు 18 – 30 సం॥లోపు యువకులు 34 మంది కావలెను. 9705553656

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

పెద్దవారికి సేవచేయుటకు ఇంటిపని, వంట పనిచేయుటకు స్త్రీలు కావలెను. రూమ్+భోజనం+వసతి కల్పించబడును. జీతం 10-11 వేలు, Hyd. సంప్ర: 72860 26405, 94914 70610.

నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ కొరకు M/F హెల్త్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీవసతి + భోజనం జీ॥ 8000-16500/- + బోనస్. ✆ 9966310431/ 7799087387

మ.నగర్ మా బ్రాంచ్ నందు జాబ్స్ చేయుటకు 18 మంది (స్త్రీ/పు)లు అర్జంటుగా కావలెను, A: 28 సం॥లోపు వారు జీతం 1000+4000 కమీషన్ ఫ్రీరూం Q: 10th to Degree పద్మావతి కాలనీ, 9963280512.

DRIVERS

హైద్రాబాద్‌లో పనిచేయుటకు బాడీలైసెన్స్ కల్గిన డ్రైవర్ కావలెను, జీతం 12000 పైన+ వసతి+భోజన సదుపాయం కనీసం ఒక సంవత్సరం అగ్రిమెంట్ సం॥ 9949869411.

SECURITY GUARDS

జడ్చర్ల, ముప్పిరెడ్డిపల్లిలో పనిచేయుటకు అనుభవం కల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥డ్యూటీ. జీతం: 7,500/- ✆ 9010906222/ 9010906111/ 040- 65555711.

COLOUR AD
5 Lines - Rs. 230/-
Extra Line - Rs. 45/-
BLACK & WHITE AD
5 Lines - Rs. 195/-
Extra Line - Rs. 40/-
(GST Extra)
CONTACT
9652885847

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



కొత్త సంవత్సరంలో మేలు జరగాలని ప్రార్థన



కొత్తకోట : కేకు కోస్తున్న మాజీ ఎమ్మెల్యే, తెదేపా నాయకుడు దయాకర్‌రెడ్డి

కొత్తకోట, న్యూస్‌టుడే : కొత్త సంవత్సరంలో ప్రజలకు మేలు జరగాలని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోటలో పార్టీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని కేకు కోసి పంచారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చినా ప్రజలు సంతోషంగా లేరని ఈ ఏడాదైనా సామాన్యులకు సంతోషం కలగాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో తెలంగాణలో ప్రజల పక్షాన తెదేపా ఉద్యమాలకు శ్రీకారం చుట్టనుందని దయాకర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో కిషన్‌నాయక్, సుధ, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ప్రేమదానం, గోకారయ్య, జనార్దన్, సత్యం యాదవ్, అమరేందర్‌రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సుంకేసుల వద్ద సందర్శకుల సందడి

రాజోలి, న్యూస్‌టుడే : జోగులాంబ గద్వాల జిల్లాలోని మండలకేంద్రమైన రాజోలి శివారులోని సుంకేసుల జలాశయంపై సోమవారం సందర్శకుల సందడి నెలకొంది. నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో సెలవు ఇవ్వడంతో.. తొలి రోజు సంతోషంగా గడిపేందుకు కర్నూలు పట్టణంతో పాటుగా, కర్నూలు జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రాజోలి, వడ్డేపల్లి మండలాల్లోని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డ్యాం ఎగువ భాగంలో నదిలో నీటిని తిలకిస్తూ.. ఆహ్లాదంగా గడిపారు. దిగువన నదిలో స్నానాలు చేస్తూ.. కొందరు కుటుంబ సమేతంగా ఇసుకలో కూర్చొని విందులు ఆరగించారు. డ్యాం వద్ద కలిసిన వారికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ చిన్నా,పెద్ద సరదాగా గడపడం కనిపించింది.



డ్యాం వద్ద తిరుగాడుతున్న సందర్శకులు



కుడికాల్వ నుంచి విడుదలైన నీరు

చీరల వేలంతో రూ. 46వేల ఆదాయం

అలంపూర్, న్యూస్‌టుడే : అయిదో శక్తి పీఠమైన జోగులాంబ ఆలయ ఆవరణలో సోమవారం చీరల వేలం పాట నిర్వహించారు. 246 చీరలకు రూ. 46,360 ఆదాయం సమకూరినట్లు ఈవో గురురాజ తెలిపారు. సిబ్బంది శ్రీను, ప్రదీప్, కుమార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



చీరలను కొనుగోలు చేసేందుకు వచ్చిన భక్తులు

కోయిలసాగర్ నీటిమట్టం 27 అడుగులు

కోయిలసాగర్ (దేవరకద్ర గ్రామీణం), న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలోని మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు కోయిలసాగర్‌లో సోమవారం సాయంత్రం నాటికి 27 అడుగుల వద్ద నీటినిల్వ ఉందని ప్రాజెక్టు ఈఈ భూపాల్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వ నుంచి నీటి విడుదలను కొనసాగుతోందన్నారు. కుడికాల్వ నుంచి 180 క్యూసెక్కుల నీరు, ఎడమకాల్వ నుంచి 90 క్యూసెక్కుల నీటిని ఆయకట్టుకు విడుదల చేస్తున్నామన్నారు.



లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ

కడ్తాల్, న్యూస్‌టుడే : మండలంలోని రావిచెడ్ గ్రామంలో సోమవారం 15 మంది లబ్ధిదారులకు జేఎఫ్‌వో రజిత గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లక్ష్మీకస్నానాయక్, నాయకులు కృష్ణయ్య, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రవి, రైతులు పాల్గొన్నారు.

కల్వకుర్తి

కాంగ్రెస్ సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షుడి నియామకం

కడ్తాల్, న్యూస్‌టుడే : కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మంకి వెంకటరమణ కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ మేరకు మండల కాంగ్రెస్‌కార్యాలయంలోసోమవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు యాట నర్సింహా వెంకటరమణకు నియామకపత్రం అందజేశారు. ఎస్టీ విభాగం మండల ఉపాధ్యక్షుడు రాంచందర్, చందర్, చెన్నయ్య, శ్రీకాంత్, షాబొద్దీన్, మహేష్, విక్రం తదితరులు పాల్గొన్నారు.


కల్వకుర్తి : వాసవీక్లబ్ ఆధ్వర్యంలో కేక్ కోస్తున్న క్లబ్ సభ్యులు


కల్వకుర్తి : గాంధీనగర్ కాలనీలో శివాజీసేవా సమితి ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు


ఊర్కొండపేట అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ఆమనగల్లులో కేకు కోస్తున్న ఆర్య వైశ్య మహిళా సంఘం సభ్యురాళ్లు

ఆశలు చిగుళ్లు తొడిగే.. ఆనందం పరవళ్లు తొక్కే

- ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు
- ఇళ్ల ముంగిట్లో ఆకట్టుకొన్న రంగవల్లులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకొన్నారు. కల్వకుర్తి పట్టణంతో పాటు కల్వకుర్తి, ఊర్కొండ, కడ్తాల్, ఆమనగల్లు, వెల్దండ, తలకొండపల్లి, మాడ్గుల మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఈ వేడుకలను ఉత్సాహపూరిత వాతావరణం మధ్య నిర్వహించుకొన్నారు. పట్టణాలు, గ్రామాల్లోని చిన్నారులు,


చౌదర్‌పల్లిలో ముగ్గువేస్తున్న చిన్నారి

యువతులు, మహిళలు తమ ఇళ్ల ముంగిట్లో రంగవల్లులను అందంగా తీర్చిదిద్ది కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు. అదేవిధంగా ఇళ్లలో కేకులను కోసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. యువతీయువకులు చరవాణుల్లో తమ బంధుమిత్రులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపారు. పలు పార్టీలు, సంఘాలు, సంస్థల నాయకులు, ప్రతినిధులు ఆయా కార్యాలయాల్లో కేకులను కోసి ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం సందర్భంగా మండల కేంద్రాల్లోని బేకరీలు, మిఠాయిల దుకాణాలు సందడిగా కనిపించాయి. కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలంటూ పలు ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. **- న్యూస్‌టుడే బృందం**


ఆమనగల్లు : శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో భక్తుల పూజలు


రాచూరులో కేక్ కోస్తున్న కాంగ్రెస్ నాయకులు


తలకొండపల్లిలో కేకు కోస్తున్న నాయకులు

అమర జవాన్లకు బీసీ సంఘం నాయకుల నివాళి

తలకొండపల్లి, న్యూస్‌టుడే : దేశ సరిహద్దు ప్రాంతంలో పాక్ జరిపిన కాల్పుల్లో అమరులైన భారత జవాన్లకు సోమవారం రాత్రి మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం నుంచి యువకులు, నాయకులు కొవ్వొత్తులతో ప్రయాణప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరులైన జవాన్లకు బీసీ సంఘం నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, శ్రీకాంత్, మహేష్, నరేష్, బాలకృష్ణ, పాండు, గణేష్, నాగరాజు, శివ, రాములు, రవి, యాదయ్య, గణేష్, సురేష్, మహేష్‌బాబు, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.


తలకొండపల్లి : కొవ్వొత్తులతో ర్యాలీ తీస్తున్న బీసీ సంఘం నాయకులు

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మాడ్గుల, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ నిర్మల, ఇంఛార్జి ప్రధానోపాధ్యాయురాలు విజయశ్రీ సోమవారం తెలిపారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సబ్ జూనియర్ పోటీల్లో ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరచిన 9వ తరగతి విద్యార్థి ఎన్.సాయికుమార్ లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం, హైజంప్‌లో ద్వితీయ స్థానంలో గెలుపొంది రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇదే తరగతికి చెందిన బి. శివకుమార్ హైజంప్ పోటీలో ప్రథమ స్థానంలో, లాంగ్ జంప్ పోటీలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు వారు చెప్పారు.


రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులు

సాగుకు నిరంతర విద్యుత్తు రైతులకు వరం

కల్వకుర్తి పట్టణం, న్యూస్‌టుడే : అన్నదాతలకు నిరంతరం విద్యుత్తును సరఫరా చేస్తూ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం రైతులకు వరంలాంటిందని మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. నిరంతరం విద్యుత్తును సరఫరాచేస్తూ ప్రభుత్వ తీసుకొన్న నిర్ణయం వల్ల కల్వకుర్తి నియోకజవర్గంలోసాగు పెరిగే అవకాశముదన్నారు. నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా ఇస్తుండటంతో రాత్రి వేళల్లో రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని అన్నారు. రైతులు విద్యుత్తును వృథా చేయకుండా అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో నగరపంచాయతీ వైస్ ఛైర్మన్ షాహెద్, మాజీ ఎంపీపీ మాధవయ్య, భీమయ్య, యాదగిరిరెడ్డి, ఆనంద్‌గౌడు, సైదులు పాల్గొన్నారు.

నేడు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

మాడ్గుల, న్యూస్‌టుడే : మండలంలోని ఆర్కపల్లి, అందుగుల గ్రామాల్లో మంగళవారం పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వనున్నట్లు మండల పశువైద్యాధికారి శేఖర్ సోమవారం తెలిపారు. రైతులు తమ పశువులకు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలన్నారు.

(మెదక్‌పల్లి)తలకొండపల్లి : మండలంలోని మెదక్‌పల్లి, మాదాయపల్లి గ్రామాల్లో మంగళవారం ఆవులకు, గేదెలకు గాలికుంటు నివారణ టీకాలను వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి డా. అగ్నివేష్ తెలిపారు. రైతులు పాడి ఆవులు, గేదెలకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని ఆయన కోరారు.

కల్వకుర్తి టౌన్

పోలీస్ స్టేషన్ : 273333	క్రైం స్టాపర్ : 1090	విద్యుత్ ఎంక్వయిరీ: 272359	గ్యాస్ ఏజెన్సీ: 273890	ఎమ్మార్వో ఆఫీస్: 272366	అవినీతి నిరోధక శాఖ: 9440446143	రైతు సమస్యలు: 08542-221213
ప్రభుత్వాసుపత్రి: 273283	అంబులెన్స్: 108	నీటి సరఫరా: 273386	ఆర్టీసీ ఎంక్వయిరీ: 273317	గ్రామ పంచాయతీ: 273388	చైల్డ్ లేబర్: 08542-220204	

కల్వకుర్తి

విద్యుత్తుప్రమాదంలో గడ్డివాము దగ్ధం

ఊర్కొండ, న్యూస్‌టుడే : ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకొంది. మండలంలోని బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన బోయ రామస్వామి తన పొలంలో గడ్డివామును నిల్వ ఉంచాడు. విద్యుత్తుతీగలు తెగి పడటంతో గడ్డివాము దగ్ధమైంది. దీని విలువ రూ. 30 వేల వరకు ఉంటుందని, అధికారులు పరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.


తర్నికల్ ప్రాథమిక పాఠశాల భవనంపై మొక్కలు


తర్నికల్‌లో గదుల కొరతతో హెచ్‌ఎం గదిలోనే చదువులు


ముకురాలలలో శిథిల భవనంలో కూర్చొన్న విద్యార్థులు

శిథిల గదులు.. చదువుకు ఇబ్బందులు

- ప్రమాదకరంగా పాఠశాలల భవనాలు
- మరమ్మతులు పట్టని అధికారులు

న్యూస్‌టుడే ప్రత్యేక పరిశీలన


పంజుగులంలో శిథిలభవనంలో కూర్చొన్న విద్యార్థులు

న్యూస్‌టుడే, నకల్వకుర్తి గ్రామీణం

కల్వకుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లోగల ప్రభుత్వ పాఠశాలల భవనాలు ప్రమాదకరంగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాలకు అధికారులు, పాలకులు మరమ్మతులు చేపట్టకపోవడంతో విద్యార్థులు శిథిలావస్థకు చేరుకొని తరగతి గదుల్లోనే బిక్కుబిక్కుమంటూ చదువులు కొనసాగిస్తున్నారు. మండలంలోని తర్నికల్, పంజుగుల, తిమ్మరాశిపల్లి, ఎల్లికట్ట, బెక్కర, జేపీనగర్, కర్కిద్ద గ్రామాల్లో గల ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన భవనాలు శిథిలావస్థకు చేరాయి. దశాబ్దాలక్రితం నిర్మించిన ఈ భవనాలకు మరమ్మతులు కరవయ్యాయి. ఫలితంగా.. విద్యార్థులు రేపోమాపో కుప్పకూలడానికి సిద్ధంగా ఉన్న తరగతి గదుల్లోనే బిక్కుబిక్కుమంటూ చదువులు కొనసాగిస్తున్నారు. కొన్ని గ్రామాల్లోని పాఠశాలల భవనాల గోడలకు మొక్కలు మొలిచాయి. మరికొన్ని గ్రామాల పాఠశాలల భవనాల గోడలు పగుళ్లుబారాయి. చిన్నపాటి వర్షాలకు గదులు జలమయమవుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా.. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండలంలోని వివిధ గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకొన్న భవనాలకు మరమ్మతులు నిర్వహించడంతో పాటు అవసరమైన చోట కొత్త భవనాలను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిక : కల్వకుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లోగల కొని ప్రభుత్వ పాఠశాలల భవనాల శిథిలావస్థకు చేరుకొన్న మాట వాస్తవమే. వీటి పరిస్థితిపై గతంలోనే ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరవగానే మరమ్మతులు చేపడుతాం. విద్యార్థులకు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకొంటాం.

- బాసునాయక్, ఎంఈవో, కల్వకుర్తి

నిరంతర విద్యుత్తుతో రైతుల్లో ఆనందం

- ప్రారంభమైన 24 గంటల సరఫరా
- ప్రయోజనమంటున్న అన్నదాతలు

కల్వకుర్తి, న్యూస్‌టుడే : ప్రభుత్వం నిరంతరం సరఫరా చేస్తున్న విద్యుత్తుతో కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని రైతుల్లో ఆనందం తొణికిసలాడుతోంది. రైతులకు 24 గంటలపాటు విద్యుత్తు సరఫరా నిర్ణయం ఆదివారం అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చింది. దీంతో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల రైతులు ఆదివారం అర్ధరాత్రే తమ పంటపొలాల వద్దకు వెళ్లి బోరమోటార్లను ప్రారంభించారు. సోమవారం ఉదయం పలు గ్రామాల్లోని రైతుల్లో ఆనందం కనిపించించి. గతంలో రాత్రి సమయంలో విద్యుత్తు సరఫరా చేయడంతో పంట పొలాల వెంట పైర్లకు నీరందించే క్రమంలో ఎన్నో ప్రమాదాల జరిగి రైతులు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలున్నాయి. ప్రభుత్వం ప్రస్తుతం నిరంతరం విద్యుత్తును సరఫరా చేస్తుండటంతో ఇలాంటి ప్రమాదాలకు అడ్డుకట్ట పడనుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత రబీలో వేరుశనగ పైరుకు ఉదయం సమయంలో నీరందించడానికి ఈ విద్యుత్తు ఉపయోగపడనుందని రైతులు అంటున్నారు. రాత్రి సమయంలో వ్యవసాయ బోరుబావుల వద్దకు వెళ్లి కరెంటు కోసం పడిగాపులు కాయడం తప్పాయని ఊర్కొండ మండలం మాదారం గ్రామ రైతులు కృష్ణారెడ్డి, అర్జున్ పేర్కొన్నారు. ఇప్పటి నుంచి రాత్రి సమయంలో మోటార్లను నిలిపేసి అవసరమున్న సమయంలో ప్రారంభించడానికి వీలు ఉంటుందన్నారు.


మాదారంలో ఉచిత విద్యుత్తుతో నీటిని సరఫరా చేస్తున్న బోరువద్ద రైతులు

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

వెల్దండ, న్యూస్‌టుడే : హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై మండలంలోని పెద్దాపూర్ గ్రామ సమీపంలో సోమవారం కారు ఢీకొనడంతో యాదయ్య వెంకటయ్య అనే ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. పెద్దాపూర్ గ్రామానికి చెందిన యాదయ్య, వెంకటయ్య ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెల్దండ వైపు వస్తున్నారు. అదేసమయంలో హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో వారిద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కడ్తాల్, న్యూస్‌టుడే : రైతులకు నిరంతరం విద్యుత్తును సరఫరా చేస్తుండటంపై హర్షం వ్యక్తం చేస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం తెరాస నాయకులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రంలో సోమవారం రైతులకు 24 గంటలు విద్యుత్తు సరఫరాను ప్రారంభించిన సందర్భంగా క్షీరాభిషేకం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు దశరథ్‌నాయక్, నేతలు హన్మానాయక్, జహంగీర్‌అలీ, భాస్కర్‌రెడ్డి, లాయక్‌అలీ, పరమేష్, శివయ్య, వెంకటయ్య, భిక్షపతి, నర్సింహ్మ, మహేష్, యాదయ్య తదిరులు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కూరగాయలను అమ్మబోతూ.. అనంతలోకాలకు

- ఎదురెదురుగా ఢీకొన్న ట్రాలీ వాహనాలు
- ఇద్దరు రైతుల దుర్మరణం
- కొత్త సంవత్సరంరోజే విషాదం


వాహనంలోంచి మృతదేహాలను బయటకు తీస్తున్న పోలీసులు


ముత్తయ్య, పర్వతాలు (పాత)


ముత్తయ్య, పర్వతాలు మృతదేహాలు

ఆమనగల్లు, న్యూస్‌టుడే : అరుగాలం శ్రమించి సాగుచేసి పండించిన కూరగాయలను విక్రయించడానికి వాహనంలో వెళ్తున్న ఇద్దరు రైతులు అనంతలోకాలకు పయనమయ్యారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలో ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీకొనడంతో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు రైతులు ఆదివారం అర్ధరాత్రి అనంతరం దుర్మరణం చెందారు. మరో గంట అయితే గమ్యస్థానానికి చేరుకోవాల్సి ఉండగా.. కొత్త సంవత్సరం రోజే చోటుచేసుకొన్న ప్రమాదంలో వారు మృతిచెందడం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఆమనగల్లు ఎస్సై రామలింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం గుట్టలపల్లి గ్రామానికి చెందిన చిందం ముత్తయ్య(46), తెలకపల్లి మండలం తాళ్లపల్లికి చెందిన కెంచ పర్వతాలు(25) అనే రైతులు కీర దోసకాయలను సాగుచేస్తారు. వీటిని బొలేరో ట్రాలీ వాహనంలో నింపుకొని హైదరాబాద్‌లో విక్రయించడం కోసం అదే వాహనంలో బయలుదేరారు. మార్గమధ్యంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం కోనాపూర్ సమీపంలోకి చేరుకోగానే అదేసమయంలో హైదరాబాద్ నుంచి ఆమనగల్లు వైపు వస్తున్న మరో టాటా ట్రాలీ వాహనం వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఆదివారం అర్ధరాత్రి అనంతరం 12.20 ప్రాంతంలో ఎదురుగా ఢీకొంది. దీంతో చిందం ముత్తయ్య, కెంచ పర్వతాలు.. వారు ప్రయాణిస్తున్న వాహనంలోనే ఇరుక్కుపోయి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాద విషయం తెలియగానే ఆమనగల్లు పోలీస్ వలయాధికారి రవీంద్రప్రసాద్, ఎస్సై రామలింగారెడ్డి, కడ్తాల్ ఎస్సై సుందరయ్య తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు వాహనాలు బలంగా ఢీకొనడంతో ఆ వాహనాలను, వాహనాల మధ్యలో ఇరుకుపోయిన ముత్తయ్య, పర్వతాలు మృతదేహాలను బయటకు తీయడం కష్టసాధ్యమైంది. దీంతో పోలీసులు వెంటనే ఆమనగల్లు నుంచి పొక్లెయినర్, మెకానిక్‌లను తెప్పించారు. రెండు గంటల పాటు శ్రమించి అతికష్టం మీద వాహనాల మధ్య ఇరుక్కుపోయిన రెండు మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం ఇద్దరు మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ రెండు వాహనాల డ్రైవర్లు సాయిలు, దేరంగుల రవిని చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి పంపించారు. ప్రమాదం కారణంగా వాహనంలోని కీర దోసకాయలు రహదారిపై చెల్లాచెదురుగా పడ్డాయి. వాటిపై నుంచి వాహనాలు వెళ్లడంతో అవి నుజ్జునుజ్జయ్యాయి. దీనికితోడు వాహనాల ఆయిల్ రహదారిపై కారడంతో ప్రమాదాలు జరగకుండా కల్వకుర్తి నుంచి అగ్నిమాపక యంత్రాన్ని తీసుకొచ్చి రహదారిని శుభం చేయించారు. ప్రమాదంపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.